మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 19-11-2025 | సంపుటి : 14 | సంచిక :163 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 19-11-2025 | Volume :14 | Issue:163 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

### ఐ బొమ్మ కేసులో సంచలన విషయాలు..

# రంగంలోకి ఈడీ




హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : ఐబొమ్మ రవి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఏడు రోజుల కస్టడీ కోరారు. దీనికి సంబంధించి నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరుగుతోంది. మరోవైపు.. నాంపల్లి కోర్టులో ఐబొమ్మ రవి బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో.. వాదనలు విచారణ జరగాయి. ఇదిలావుంటే.. ఐబొమ్మ రవి కేసులో ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కేసు వివరాలు ఇవ్వాలంటూ హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఇప్పటికే ఐబొమ్మ రవి అకౌంట్‌లోని మూడున్నర కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారు. అయితే.. విదేశీ అకౌంట్ల నుంచి రవి ఖాతాలోకి భారీగా నిధులు రావడంతో మనీలాండరింగ్ జరిగినట్టు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.

ఇక.. ఈ నెల 14న ఐబొమ్మ రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ పోలీసులకు సవాల్‌గా మారిన ఐ-బొమ్మపై కొన్నాళ్లుగా ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో.. ఇటీవల ఓ బెట్టింగ్ యాప్ నుంచి ఐబొమ్మ రవి నగదు స్వీకరించినట్లు గుర్తించి.. ఆ దిశగా దర్యాప్తు చేశారు. డు. దీని ఐపీ అడ్రస్ మూసాపేటలోని విస్టా అపార్ట్‌మెంట్స్‌లో ఉన్నట్లు తేలింది. దీనికి సంబంధించి విచారణ జరుగుతున్న సమయంలోనే ఐబొమ్మ రవి ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ రావడంతో అతన్ని అరెస్ట్ చేసి.. కటకటాల్లోకి నెట్టారు. ఇక%ౌ% బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఎంత సంపాదించాడు?.. ఏ ఏ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాడు?.. అనే అంశాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు.

### తెలంగాణకు మరోసారి జాతీయస్థాయిలో

# అవార్డుల పంట





ఢిల్లీ, హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం-2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది.

జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ (మంగళవారం) పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు.

మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి.

# మోదీ సహకరిస్తే రాష్ట్రాలన్నీ అభివృద్ధి చెందుతాయి

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :దేశానికి పెద్దగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని



ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు.జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు.

### ఆల్మట్టి ఎత్తు పెంచితే

# తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బ

న్యూఢిల్లీ, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : జలశక్తి మంత్రిత్వశాఖలో తెలంగాణకు చెందిన పలు ప్రాజెక్టులు పెండింగ్ ఉన్నాయని.. వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి 90 టీఎంసీల నీరు కేటాయించాలని గతంలో కోరామని చెప్పారు. తొలి దశలో మైనర్ ఇరిగేషన్ల ప్రాజెక్టుల కింద ఉన్న 45 టీఎంసీలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. సమ్మక్క - సాగర్ ప్రాజెక్టుపై లేవనెత్తిన అభ్యంతరాలను ఇప్పటికి నివృత్తి చేశామని.. అందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సమ్మక్క - సారక్క ప్రాజెక్ట్‌కు గోదావరి నీటి కేటాయింపులు చేయాలనీ అడిగినట్లు చెప్పారు. సెంట్రల్ వాటర్ కమిషన్‌ను సమ్మక్క - సారక్కకు అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్, కృష్ణా ట్రిబ్యునల్ 2 ఏపీ ,తెలంగాణ మధ్య 811 టీఎంసీలు కేటాయించారని.. కానీ అది ముందుకు సాగడం



లేదని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పునర్ పంపిణీపై ట్రిబ్యునల్ 2 విచారణ త్వరగా పూర్తి అయ్యేలా కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

గోదావరి మిగులు జలాలపై ఎవరికి హక్కు లేదని కుండ బద్దలు కొట్టారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ టెండర్లు రద్దు చేసినా మరొక పేరుతో ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ చేపట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పోలవరం - బనకచర్లకు ఫ్రీ ఫిజిబులిటి రిపోర్ట్‌ను ఏపీ ప్రభుత్వం సబ్మిట్ చేసిందని.. తాము ఫిర్యాదు

2లో

## భవిష్యత్తులో ప్రతిపక్ష పాత్రను పోషిస్తా



హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై, తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో తనకు ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని, కుట్రపూరితంగా తనను, తన కుటుంబాన్ని పార్టీకి దూరం చేశారని ఆరోపించారు. ప్రస్తుతానికి కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్

2లో

### టిజి పి ఎస్ సి గ్రూప్-2 రిజల్ట్స్

## హైకోర్టు కీలక నిర్ణయం వెలువడు!

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాష్ట్రంలో 2015లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించిన వివాదంపై హైకోర్టు తాజాగా కీలకమైన, సంచలనాత్మక తీర్పును ప్రకటించింది. దాదాపు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఈ న్యాయపోరాటం వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే దిశగా మలుపు తిరిగింది. 2019లో

2లో




## బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



సిరిసిల్ల, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్) : అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమా

2లో

## షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా



బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆ దేశ కోర్టు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా.. షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించినందున.. ఆమెను తమకు అప్పగించాలని.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు షేక్ హసీనా

2లో

# ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బ

చేయడంతో దాని టెండర్ రద్దు చేశారని గుర్తు చేశారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా ఇల్లీగల్.. తమ ఫిర్యాదుతో ఈ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని గతంలో కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరామన్నారు. ఆల్మట్టి ఎత్తును పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని దాన్ని అడ్డుకోవాలన్నారు.ఆల్మట్టి ఎత్తు 512 అడుగులకు మించి నిర్మాణం చేయకూడదని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఆల్మట్టి డ్యాం హైట్ పెంచితే తెలంగాణ ప్రజల ప్రయోజనాలు దెబ్బ తింటాయన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచకుండా కర్ణాటకను కట్టడి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఉత్తమ్ సూచించారు. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు అందజేశామని వివరించారు. 20 నెలల క్రితం రాష్ట్రంలో చేపట్టిన ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరామన్నారు. కేంద్ర జల శక్తి సూచన మేరకు.. దేవాదుల ప్రాజెక్టు మినహా అన్ని ప్రాజెక్టులు ఆపేశామని గుర్తు చేశారు. సీడబ్ల్యూసీ నుంచి ప్రాజెక్టులకు పెట్టుబడుల అనుమతులు ఇప్పించాలని కోరామన్నారు.

పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కొన్ని ప్రతిపాదనలు చేశామని తెలిపారు. సాంకేతికంగా, ఆర్థికంగా నాలుగు ప్రాజెక్టులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ముక్తేశ్వర్ చిన్న (కాళేశ్వరం ), చనాకా కొరాట బ్యారేజ్ కెనాల్, మోదీ కుంట వాగు ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు మంజూరు కావాల్సి ఉందన్నారు. తెలంగాణ, ఏపీ విభజన చట్టం ప్రకారం %ఎతీఎఎ% బోర్డుకు అధికారం ఇచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. టెలీమెట్రి పెట్టాలని కేంద్రాన్ని కోరామన్నారు. దీనిలో కొంత పురోగతి సాధించినట్లు చెప్పారు. తొలి దశలో 18 టెలిమెట్రీలు పూర్తయ్యాయని చెప్పారు. రెండో దశ కింద 9 టెలిమెట్రీలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మూడో దశ కింద మరో 11 టెలీమెట్రిలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. రెండు, మూడు దశల్లో కేఆర్‌బీఎంకి ఆదేశాలు ఇచ్చి టెలీమెట్రి పెట్టాలని కేంద్ర జల శక్తి మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. దీని వల్ల అంతర్ రాష్ట్రాల జల వివాదాలు జరగకుండా ఉంటాయని మంత్రి ఉత్తమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

యక, పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు.మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# భవిష్యత్తులో ప్రతిపక్ష పాత్రను పోషిస్తా

నుంచి తనను సస్పెండ్ చేశారని, ఆ పార్టీతో తన బంధం తెగిపోయిందని కవిత తేల్చిచెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరరావును పార్టీ వదులుకోవడమే బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తుమ్మల లాంటి నేతను దూరం చేసుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనకు, జాగృతి కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీస గుర్తింపు కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు రెండూ తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాయని కవిత విమర్శించారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో తామే బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని ప్రకటించారు. సామాజిక తెలంగాణ సాధనే తన ఆశయమని, అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని స్పష్టం చేశారు.

# మంజీరా పైప్ లైన్ కోసం దొడ్ల వెంకటేష్ గౌడ్ కి వినతి పత్రం అందించిన ఆల్విన్ కాలనీవాసులు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి కాలనీ కి మంజీరా వాటర్ పైప్ లైన్ వేయించాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యను ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో మంజీరా పైప్ లైన్ సంక్షన్ చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ప్రకాష్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా

అప్పగింత అంశం భారత్-బంగ్లాదేశ్ దౌత్య సంబంధాల్లో కీలక మలుపుగా మారింది. ప్రస్తుతం భారత్‌లో ఉంటున్న హసీనాను వెంటనే తమకు అప్పగించాలని ఢాకాలోని తాత్కాలిక ప్రభుత్వం న్యూఢిల్లీని కోరింది.

2024 జూలైలో బంగ్లాదేశ్‌లో చెలరేగిన విద్యార్థుల తిరుగుబాటును అణచివేసేందుకు అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు గాను.. హెలికాప్టర్లు, డ్రోన్‌లు, మారణాయుధాలను ఉపయోగించి విద్యార్థి నిరసనకారులను చంపడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై షేక్ హసీనాకు ట్రైబ్యునల్ మరణశిక్ష విధించింది. భారత్-బంగ్లాదేశ్ మధ్య ఉన్న ప్రత్యర్పణ ఒప్పందం ప్రకారం.. శిక్ష పడిన షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను అప్పగించడం న్యూఢిల్లీకి తప్పనిసరి బాధ్యత అని పేర్కొంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన వీరిద్దరికీ ఆశ్రయం కల్పించడం స్నేహపూర్వకం కాని చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది.

భారత్ స్పందన షేక్ హసీనాకు విధించిన మరణశిక్ష తీర్పుపై స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. తాము తీర్పును గమనించామని తెలిపింది. అయినప్పటికీ.. షేక్ హసీనాను అప్పగించాలనే ఢాకా డిమాండ్‌పై మాత్రం స్పందించలేదు. పొరుగు దేశంగా.. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాల కోసం.. శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం ఉండేలా చూస్తామని తెలిపింది. ఈ లక్ష్యాలను సాధించడానికి తామను నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది.

హసీనా అప్పగింత కష్టమేనా? ప్రత్యర్పణ అభ్యర్థనలను సాధారణంగా గౌరవించినప్పటికీ.. షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలుస్తోంది. భారత చట్టాలు, ద్వైపాక్షిక ఒప్పందం రెండూ మన దేశానికి చాలా వెసులుబాటును కల్పిస్తున్నాయి. ప్రత్యర్పణ ఒప్పందంలోని ఆర్టికల్ 8 ప్రకారం.. నిందితుడిపై ఉన్న అభియోగాలు అన్యాయమైనవి లేదా అణచివేతకు గురిచేసేవి అని నిరూపించగలిగితే.. అప్పగింత అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది. షేక్ హసీనాపై ఉన్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవి కావచ్చనే కారణంతో భారత్ ఈ విజ్ఞప్తిని తిరస్కరించే అవకాశం ఉంది.

ఆర్టికల్ 6 ప్రకారం.. హత్య, ఉగ్రవాదం వంటి తీవ్రమైన నేరాలు మినహా రాజకీయ స్వభావం ఉన్న నేరాలకు నిందితులను అప్పగించడాన్ని తిరస్కరించవచ్చు. షేక్ హసీనాపై ఉన్న కొన్ని ఆరోపణలు దీని పరిధిలోకి రాకపోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రత్యర్పణ చట్టం 1962లోని సెక్షన్ 29 భారత ప్రభుత్వానికి రాజకీయ ప్రేరేపిత అభ్యర్థనలను.. న్యాయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అభ్యర్థనలను తిరస్కరించే అధికారాన్ని ఇస్తుంది.

షేక్ హసీనా స్పందన ఇక తనకు మరణశిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పుపై స్పందించిన షేక్ హసీనా ఇది రాజకీయ ప్రేరేపితమైన తీర్పు అని దాన్ని ఖండించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో.. షేక్ హసీనాకు ఆశ్రయం కల్పించడంపై భారత్ అంతర్జాతీయంగా, ద్వైపాక్షికంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

# టిజి పి ఎస్ సి గ్రూప్-2 రిజల్ట్స్: హైకోర్టు కీలక నిర్ణయం వెలువడు!

టిజి పి ఎస్ సి విడుదల చేసిన తుది ఎంపిక జాబితాను పూర్తిగా రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నిర్ణయానికి కారణం పరీక్ష నిర్వహణలో జరిగిన తీవ్రమైన లోపాలు మరియు అక్రమాల ఆరోపణలు. ప్రత్యేకంగా 2015 గ్రూప్-2 పరీక్షలకు సంబంధించిన షీట్లు ట్యాంపర్ చేయబడ్డాయని ఆందోళన చెందిన పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.విచారణ సమయంలో ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు టిజి పి ఎస్ సి పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తాయి. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా కమిషన్ పట్టించుకోలేదని కోర్టు స్పష్టం చేస్తూ, ప్రభుత్వ నియామక వ్యవస్థ న్యాయస్థాన ఆదేశాలను పాటించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో హైకోర్టు టిజి పి ఎస్ సి కు కఠిన ఆదేశాలు జారీ చేసింది. 2019లో విడుదల చేసిన ఎంపిక జాబితాను తక్షణం ఉపసంహరించుకోవడంతో పాటు, వివాదాస్పదమైన షీట్లను నిష్పాక్షికంగా తిరిగి మూల్యాంకనం చేయాలని, మొత్తం ప్రక్రియను ఎనిమిది వారాల్లో పూర్తి చేసి సవరించిన కొత్త సెలక్షన్ లిస్ట్‌ను విడుదల చేయాలని ఆదేశించింది.ఈ తీర్పుతో ఇప్పటికే ఉద్యోగాల్లో చేరిన కొందరికి నిరాశ కలిగించినా, న్యాయం కోసం దీర్ఘకాలంగా పోరాడిన అనేక మందికి ఇది పెద్ద ఊరటగా మారింది. ప్రభుత్వ నియామకాల్లో పారదర్శకత మరియు నిష్పాక్షికత అత్యంత కీలకం అన్న స్పష్టమైన సందేశాన్ని ఈ తీర్పు మరోసారి బలంగా తెలియజేసింది.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి

## పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** ఇందిరా నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు.సంక్షేమ సంఘాల నిర్వాహకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ సభ్యులను కృష్ణారావు ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్.గిరిసాగర్, ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం , కోశాదికారి ఎమ్.చక్రవర్తి లతోపాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన నూతనంగా ఎన్నికైన కమిటీ వారు బస్తీ సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని తాను కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ను, బాలనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# రానున్న గ్రేటర్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## జనసైనికులకు, వీర మహిళలకు సూచించిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు.






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** మంగళవారం హైదరాబాద్ కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాదారం రాజలింగం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొనడం విశేషం.

ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమైనవి అని పేర్కొన్నారు.ప్రతి డివిజన్‌లో పార్టీ బలోపేతం మరియు స్థానిక సమస్యలలో వున పరిస్థితులను విశ్లేషించాలి . ఇంటింటికి ప్రచారం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి చేరవేయాలని సూచించారు.

యువత మరియు వీర మహిళలు, కాలనీవాసులందరికీ చేరువయ్యేలా సమాజ సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సూచనల మేరకు, రానున్న రోజుల్లో ప్రత్యేకమైన శిక్షణ తరగతులు, కోర్ కమిటీ మీటింగ్స్, బూత్ స్థాయి సమీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు , మరియు పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసి, గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో వీర మహిళ ఛైర్మన్ కావ్య, జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి, కుకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , మరియు గ్రేటర్ హైదరాబాద్ లోని వివిధ నియోజకవర్గ డివిజన్ కోఆర్డినేటర్లు , ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం....





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పరిరక్షణ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మానవ హారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టిపిసిసి మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు.స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరించనున్నామన్నారు. పర్యావరణానికి చెరువులే ఆదరువు అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని అభివర్ణించారు.చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పని చేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ,చెరువులను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానం అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల అన్ని చెరువుల రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.తమ్మిడి కుంట చెరువు పునర్జీవనం తర్వాత సుజల జలంతో అపురూప దృశ్యకావ్యం ఆవిష్కృతమైంది అనడంలో ఎటువంటి సందేహం లేదని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శంకుస్థాపన



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం గచ్చిబౌలి గౌలిదొడ్డిలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో,మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పనుల పూర్తయ్యిన తర్వాత గౌలిదొడ్డిలో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు.శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష , ఏ ఈ రషీద్,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ ,ప్రసాద్, కిషన్,కృష్ణ, శ్రీశైలం,శ్రీను,డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు పరామర్శ

## గీత వృత్తిలో మరణించిన కుటుంబానికి 10 లక్షలు చెల్లించాలి





**ధర్మసాగర్ 18 నమస్తే హైదరాబాద్** మరణించిన గీతా కార్మిక కుటుంబాలను తెలంగాణ కల్లు కార్మిక సంఘం జిల్లా నాయకులు పరామర్శించారు. ఈనెల 14వ తేదీన ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామంలో తాడిచెట్టు పైనుండి పడి మరణించిన మోడెం యాదగిరి కుటుంబాన్ని, అనారోగ్యంతో మరణించిన మల్లికుదుర్ల గీత కార్మికుడు కత్తి రాజమౌళి కుటుంబాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తి ప్రమాదంలో మరణించిన మోడం యాదగిరి గౌడ్ కుటుంబానికి తక్షణమే పది లక్షల రూపాయలు చెల్లించాలని, అలాగే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలు చెల్లించి గీతా కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం యాదగిరి గౌడ్, మాజీ అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దె అశోక్ గౌడ్, ధర్మసాగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు చింత మధు గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, నారాయణగిరి సొసైటీ అధ్యక్షులు గద్దె రాజయ్య గౌడ్, ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్



**నమస్తే హైదరాబాద్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు.బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

# బేరింగ్ ఊడిపోయి మోరీలో పడిన ట్రాక్టర్



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్)** ధర్మసాగర్ ఎస్సీ కమ్యూనిటీ భవనం సమీపంలో ట్రాక్టర్ బేరింగ్ ఊడిపోయి పక్కనే ఉన్న మోరీలో పడిపోయింది. మంగళవారం ఉదయం దర్శసాగరక్కు చెందిన కంది రాజు తన వాహనాన్ని వడ్డెర కాలనీ నుంచి ఎస్సీ భవనం వైపు తోలుకుంటూ వస్తుండగా మార్గమధ్యలో దాని బేరింగ్ ఊడిపోయి ఒక పక్కకు నెట్టుకుపోయి మోరీలో పడింది. డ్రైవర్ వాహనంపై నుంచి పక్కకు దూకడంతో అతను ప్రమాదం నుంచి బయటపడ్డాడు. వాహనం పాక్షికంగా దెబ్బ తిన్నది ఏవరికి ఏవిధమైన ప్రమాదం జరగలేదని డ్రైవర్ రాజు తెలిపారు. స్థానికుల సహాయంతో జేసీబీతో ట్రాక్టర్ను మోరిలోంచి బయటకు తీశారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బిఎంఎస్ సమావేశంలో పాల్గొన్న ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బి.ఎం.ఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , మీర్పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ అధ్యక్షులు రాంప్రదీప్, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, యోగేశ్వర్ రెడ్డి, అభిషేక్ గౌడ్, దయాగౌడ్, మంజులవాణి, డిపిఎస్, బి ఎం ఎస్ కార్మికులు, డ్రైవర్లు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఐఐ సమ్మిట్‌లో ఆ జిల్లాకు వేల కోట్ల పెట్టుబడులు.



**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు ఈ పెట్టుబడుల ప్రవాహం నిదర్శనమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కొనియాడారు. ఈ పెట్టుబడుల్లో నెల్లూరు జిల్లాకు పారిశ్రామికంగా భారీగా లబ్ధి చేకూరనుంది. ఈ సదస్సు విజయవంతం కావడంతో ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి వల్లే ఈ సీఐఐ సమావేశం విజయంవంతమైందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం తొలుత రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను అంచనా వేస్తే, అంతకుమించి రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం దేశంలోనే అత్యధికమని, ఇది గొప్ప విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. పేపర్లపై కాకుండా నేలపై శంకుస్థాపనలు చేసి, ఆ కంపెనీలను పూర్తి చేసేలా ఫాలోఅప్ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు.

నెల్లూరు జిల్లాకు రూ.6,815 కోట్ల పెట్టుబడులు

రాష్ట్ర స్థాయి పెట్టుబడులతో పాటు జిల్లా స్థాయిలో కూడా భారీగా అభివృద్ధి జరగనుందని ఎంపీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లాకు మొత్తం రూ.6,815 కోట్ల పెట్టుబడుల ద్వారా 4,800 మందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడుల్లో ప్రముఖంగా జేఎం బాక్సీ గ్రూప్ సంస్థ రూ.3 వేల కోట్లతో మెరైన్ సర్వీస్, లాజిస్టిక్స్, పోర్ట్ బేస్డ్ కంపెనీని ఏర్పాటు చేయనుండగా దీని ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ఇండోసోల్ కంపెనీ రూ.2,200

4లో

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి :

## కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ని వారి కార్యాలయంలో కలిసి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్స్ వద్ద ఫుటోవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ కొరకు నిధులు కేటాయించాల్సిందిగా డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ దశలవారీగా స్ట్రామ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్లకు నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించడానికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ కు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# రహదారి మధ్యలో ఉన్నట్రాన్స్ఫార్మర్ తొలగించాలి..!



**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్ ):**హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములోని బస్టాండ్ సెంటర్ వద్ద సంవత్సరాల తరబడి రహదారి మధ్యలోనే ట్రాన్స్ఫార్మర్ ఉ ండటం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం, ప్రమాదాలకు కారణమవుతోంది.బస్టాండ్ ఏరియా రోజు వేలాది మంది రాకపోకలు జరిగే ప్రధాన కేంద్రం అయినప్పటికీ, రోడ్డుకు మధ్యలో నిలిచిన ఈ ట్రాన్స్ఫార్మర్‌ను మార్చడానికి అధికారుల నుండి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.వాహనదారులు, విద్యార్థులు, బాటసారులు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు పలుమార్లు సంబంధిత శాఖలకు వినతులు చేసినా ఫలితం లేకపోవడం ఆవేదనగా మారింది. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అత్యవసర సేవలు అందించే ట్రాన్స్ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించి, రహదారిని విస్తరించాలన్న ప్రజల డిమాండ్‌పై అధికారులు వెంటనే స్పందించాలని ధర్మసాగర్ బస్టాండ్ సెంటర్ ప్రజలు కోరుతున్నారుతక్షణ చర్యల కోసం ఎదురుచూస్తున్నారు.

# అసిస్టెంట్ కమిషనర్ తో సమావేశమైన అమరావతి రైతులు.. డిమాండ్లపై చర్చ!



**నమస్తే హైదరాబాద్** అమరావతి ప్రాంత రైతులు %జ=ణూ% అసిస్టెంట్ కమిషనర్తో రాజధాని ప్రాంతంలోని ప్రధాన కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించి, తమ సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కార్యాలయం అందుబాటులో ఉండటం ఉపయోగకరంగా ఉందని, తమ అనుమానాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకున్నామని తెలిపారు. తాము కోరిన అమరావతి డీ-నోటిఫికేషన్‌ను రానున్న పార్లమెంట్ సమావేశాల్లో చేస్తామని, అలాగే %=%5 జోన్‌లో కేటాయించిన వారికి స్థానికంగా ఉండే దగ్గర ప్రాంతంలో ఇచ్చి త్వరలో సెటిల్ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న మూడు రాజధానుల కేసు విషయం గురించి త్వరలో మాట్లాడి పరిష్కరిస్తామని అధికారులు చెప్పారని వెల్లడించారు. దీనితో పాటు, కరకట్ట బలోపేతం, గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యల పరిష్కారం గురించి కోరామన్నారు. అయితే, “ అధికారులు తమను హేళనగా చూస్తున్నారు” అంటూ రైతులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్‌లో సమస్యలు పరిష్కారం కాకుండానే ‘అయినట్లుగా’ మెసేజ్ లు వస్తున్నాయని, గ్రీవెన్స్ డిప్యూటీ కలెక్టర్ జయ శ్రీ పై కూడా ఫిర్యాదు చేశామని, ఇప్పటివరకు ఇచ్చిన గ్రీవెన్స్ ఫిర్యాదులు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన 14 అంశాల వినతి పత్రం గురించి ప్రశ్నించగా, రోడ్డు పోట్లు, గ్రామ కంఠాలు, జరీబు నాన్ జరీబు వంటి కొన్ని అంశాలు క్లిష్టతరమని కమిషనర్ చెప్పారని, వాటన్నిటికీ గతంలో పని చేసిన ల్యాండ్స్ డైరెక్టర్ కారణమని కమిషనర్ దృష్టికి గట్టిగా తీసుకెళ్ళామని రైతులు చెప్పుకొచ్చారు.

# నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ డిసిపి కి వినతి పత్రం అందజేసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** నాగోల్ నుండి ఉప్పల్ కు వచ్చుదారిలో నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డిసిపి డి. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న యూటర్న్ మార్చి వేరే చోటుకు ఏర్పాటు చేయాలని, శిల్పారామం హెచ్ఎండిఏ వైపు ఉన్న సర్వీస్ రోడ్డు పూర్తిగా ఏర్పాటు చేయకపోవడం వల్ల రామంతపూర్ లోని కాలనీలకు, హెచ్ఎండిఏ ప్రాంతంలో గల నివాసముంటున్న ప్రజలకు ఇంటికి చేరుకోవడానికి సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ట్రాఫిక్ డిసిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సి.ఐ. నాగరాజు, ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గోసుల, ఒంపు లక్ష్మయ్య ,డాన్ బిక్షపతి, గోలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# రామంతపూర్ ప్రభుత్వ జి ఎస్ పి ఎస్ హెూమియోపతి వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ




**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** నషా ముక్తి భారత అభియాన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞను రామంతాపూర్ లోని ప్రభుత్వ జేఎస్ పి ఎస్ హెూమియోపతి వైద్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. లింగరాజు మాట్లాడుతూ విద్యార్థులు యువత మాదక ద్రవ్యాల మాయలో పడొద్దని, వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులు యువత భారతదేశ భవిష్యత్తు అని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యార్థులు బంగారు భవిష్యత్తును నెలకొల్పుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పార్థసారథి, వైస్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగు గుట్ట గిరి ప్రదక్షణ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** శ్రీ వెలుగుట్ట మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో (హబ్సిగూడ)కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. పెద్ది గారి శ్రీకాంత్ , ఫన్నీ శర్మ ,బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి , గణేష్ నాయక్, ఆకారపు అరుణ్ పటేల్,కంది శ్రావణ్ రెడ్డి, విజయ్ కుమార్,పైట మురళి, రాజన్న, కరిపే అనిల్, భక్తులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ







**ఉప్పల్, నవంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** నషా ముక్తి భారత అభియాన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా మాదక ద్రవ్యాల వినియోగంకి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞను ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ (ఎడిసి ) %ฉ% ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కారక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా. కె. విజయ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మాయలో పడొద్దని, వాటికి దూరంగా ఉండాలని, వాటికి సంబంధిన సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు 1908 ద్వారా తెలియచేయాలని విద్యార్థులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డా.ఆర్. చంద్రసాగర్ మాట్లాడుతూ నషా ముక్తి భారత్ అభియాన్ ద్వారా దేశమంతటా మాదక ద్రవ్య దుర్వినియోగ కార్యక్రమాలు జరుగు తున్నాయని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా. రవిప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్, డా. రాజశ్రీ, డా. తిరుపతయ్య, కె.గీత, డా.యమున, పి.విజయ్ కుమార్,డా.వి. శ్రీనివాసరావు డా. వెంకటేశ్వర్లు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

---

కోట్లతో ఏర్పాటు కానుంది. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన ఆర్‌సీఆర్‌టీ కంపెనీ రూ.1615 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 1300 మంది ఉద్యోగాలు పొందుతారని వివరించారు. త్వరలోనే గ్లాస్ తయారీ కంపెనీలు కూడా జిల్లాకు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు.పాలనా దక్షత - దార్శనికతగత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, లూలూ, బి.ఆర్. షెట్టి గ్రూప్, టైటాన్ వంటి ప్రముఖ పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది సీఎం చంద్రబాబు నాయుడు పాలనా నైపుణ్యం అని ఎంపీ కొనియాడారు. ఇతర రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి ఆలోచిస్తుంటే, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని ఆయన వివరించారు. 2029 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో ఉండేలా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్‌కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత 17 నెలలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని, ఈ పెట్టుబడుల ప్రవాహం చూస్తుంటే ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్ అని నమ్మకం కలుగుతోందన్నారు.

# భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనం కల్పిద్దాం..

- డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ..
- ఆరు లక్షల మంది భవానీ భక్తులు తరలివస్తారని అంచనా..
- భవానీ దీక్షా విరమణలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయండి..
- దసరా విజయోత్సవ స్ఫూర్తితో భవానీ దీక్షా విరమణలనూ విజయవంతం చేద్దాం అంటూ ప్రణాళిక

మీడియా సమావేశం లో – ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు






**నమస్తే హైదరాబాద్ :** మాలధారణ చేయడం ద్వారా భవానీ దీక్షలను స్వీకరించి అత్యంత నియమనిష్టలతో 41 రోజుల పాటు పూజలు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి తరలివచ్చే భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించడంతో పాటు ఇరుముడుల సమర్పణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి దీక్షా విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.

డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ లతో కలిసి సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. భవానీ దీక్షల విరమణకు గత ఏడాది 3.20 లక్షల మంది భవానీ భక్తులు దర్శనానికి తరలిరావడం జరిగిందని.. ఈ ఏడాది ఆరు లక్షల మందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. భవానీ మాలధారణ చేసి 41 రోజులు కఠోరమైన నియమనిష్టలు భక్తి శ్రద్ధలతో పూజలు ఆచరించి అమ్మవారికి ఇరుముడులు సమర్పించేందుకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారన్నారు. అయిదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు ఉంటాయని రోజుకు దాదాపు లక్ష వరకు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. చివరి రెండు రోజుల్లో దాదాపు లక్షా 50 వేల మంది భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలలో అంచనాలకు మించి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చినప్పటికి అధికారులు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు కారణంగా ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించామన్నారు. ఇదే స్ఫూర్తితో టీమ్ ఎన్టీఆర్ జిల్లా భవానీ దీక్షల విరమణను విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు 36 సెక్టార్లను ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్‌కు ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా భక్తుల హెూల్డింగ్ పాయింట్లు కేశఖండన ప్రదేశాలు, స్నాన ఘట్టాలు, గిరిప్రదర్శన, క్యూ లైన్లు, ఇరుముడుల సమర్పణ, హెూమ గుండం, లడ్డు విక్రయ కేంద్రాలకు సంబంధించిన సెక్టార్ అధికారులు అత్యంత అప్రమత్తంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భవానీ భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా సమాచార కేంద్రాలు నిరంతరం అనౌన్స్మెంట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని లడ్డు విక్రయ కేంద్రాలు, ఉచిత భోజన సౌకర్యకేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ఈ ఏడాది 10 వేల మందికి పైగా భక్తులు కలశ జ్యోతులను సమర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయిర్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని మ్యాట్లను మూడో రోజు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అవసరమైన తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, హెూల్డింగ్ పాయింట్ల వద్ద మరుగుదొడ్ల సంఖ్య పెంచాలని టోల్ గేట్ నుండి ఓం టర్నింగ్ మధ్యలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవానీ భక్తుల దీక్షా వస్త్రాలను స్నాన ఘట్టాల వద్ద వదిలివేస్తారని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వస్త్రాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనకు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సమన్వయ శాఖలకు సంబంధించి ఇద్దరు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.

నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. పోలీసు అధికారులు, సిబ్బంది.. వివిధ శాఖల అధికారులు, సెక్టార్ అధికారులను సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయల సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో 300లకు పైగా సీసీటీవీలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

భవానీ దీక్షా విరమణలకు ప్రణాళికాయుత ఏర్పాట్లు: ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు మూడు ప్రదేశాలలో హెూమ గుండాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కలశ జ్యోతుల భక్తులు, భవానీ భక్తులకు చిన్న లడ్డు, పులిహెూర ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో గిరి ప్రదర్శన, అమ్మవారి ఊరేగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం సామాన్లు క్లోక్‌రూమ్‌ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లడ్డుల విక్రయానికి 14 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 850 మంది నాయి బ్రాహ్మణులతో 24 గంటలు కేశఖండన కేంద్రం నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భవానీ భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది 20 లక్షల లడ్డులు సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 15 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో దీక్షా విరమణలు జరిగేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయం భవానీ దీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఈవో శీనా నాయక్ వివరించారు. సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్ జి.రామకృష్ణ, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈఈలు కె. కోటేశ్వరరావు, పి. రాంబాబు, ఆలయ సహాయ ఇంజనీయర్లు, పర్యవేక్షకులు, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖ వీఎంసీ, సమాచార శాఖ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అడవుల నుంచి విజయవాడకు మావోయిస్టులు !



**నమస్తే హైదరాబాద్ :** మావోయిస్టులు అడవుల్లో ఉంటే వెంటపడి కాల్చి చంపుతున్నారని మైదాన ప్రాంతాలకు మకాం మారుస్తున్నారు. వారిలో ఎక్కువ మంది ఛత్తీస్ ఘడ్ నుంచి విజయవాడకు వచ్చారు. విజయవాడలోని ఆటోనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవంతిలో ముఫ్ఫై మందికిపైగా మావోయిస్టులు షెల్టర్ తీసుకున్నారు. వారందర్నీ గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. వారు ఏపీలో ఓ ప్రముఖ నాయకుడ్ని హత్య చేసి తమ ఉనికి బలంగా చాటాలని ప్లాన్ తో వచ్చారని అనుమానిస్తున్నారు.

మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఉదయం అల్లూరి జిల్లా అడవుల్లో ఎన్ కౌంటర్ కావడంతో.. వీరి గురించి సమాచారం బయటకు వచ్చింది. వెంటనే అందర్నీ పట్టుకున్నారు. ఒక్క విజయవాడలోనే కాదని.. ఏపీలో పలు చోట్ల వీరు షెల్టర్ తీసుకున్నట్లుగా గుర్తించారు. కాకినాడలోనూ ఇద్దర్ని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఎక్కువ మంది మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ సెక్యూరిటీగా పని చేస్తారు. మరి దేవ్ జీ ఎక్కడ ఉన్నారన్నది తేలాల్సి ఉంది. హిడ్మా ఎన్ కౌంటర్ తో మావోయిస్టులకు ఉన్న ఆశలన్నీ చెదిరిపోయినట్లే. విజయవాడలో దొరికిన వారంతా మాడ్వీ హిడ్మా దళానికి చెందిన

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్?జిల్లా బదిలీలపై ఏపీ సర్కార్ ఉత్తర్వులు..




**నమస్తే హైదరాబాద్ :** గామ, వార్డుసచివాలయాలలో పనిచేసే ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపికబురు వినిపించింది. స్పౌస్ గ్రౌండ్స్‌పై ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్లకు ప్రభుత్వం కొత్త గైడ్‌లైన్స్ విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ట్రాన్స్‌ఫర్ల కోసం పలు నిబంధనలు విధించారు. అలాగే భార్యాభర్తలలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగులు అయితేనే బదిలీల కోసం పరిగణిస్తారు. అలాగే కేసులు ఉంటే పరిగణనలోకి తీసుకోరు. ఈ మొత్తం ప్రక్రియను నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సబ్బవరం మండలం వంగలిలో రూ.400 కోట్లతో భవనాల నిర్మాణం



**నమస్తే హైదరాబాద్ :**ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ)కి శాశ్వత క్యాంపస్ సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 157.36 ఎకరాల్లో భవన నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయి. దీంతో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి అక్కడకు షిఫ్ట్ అయ్యేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి శాశ్వత క్యాంపస్‌కు వెళ్లాలని అధికారులు భావించారు. అయితే, కొన్ని పనులు పెండింగ్‌లో ఉండడం, ఇతర కారణాలతో జనవరి ఐదో తేదీ నుంచి శాశ్వత క్యాంపస్‌లో తరగతులు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు.

వంగలిలో సుమారు రూ.400 కోట్ల వ్యయంతో భవన నిర్మాణాలను చేపట్టారు. మరో రూ.100 కోట్లతో అత్యాధునిక లేబొరేటరీ, లైబ్రరీ, మరో రూ.50 కోట్లతో ఫర్నీచర్, ఇతర మౌలిక సదుపాయాలను సమకూర్చుకున్నారు. ప్రస్తుతం వర్సిటీ అవసరాలకు అనుగుణంగా మొదటి ఫేజ్ నిర్మాణాలను పూర్తిచేశారు. భవిష్యత్తు అవసరాల కోసం రెండో ఫేజ్ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఇందుకోసం కూడా కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరుచేసింది.

విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ వర్సిటీని రాష్ట్రానికి కేటాయించగా, 2016 నుంచి ఏయూలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. పెట్రోలియం ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, ఎమ్మెస్సీ అప్లైడ్ జియాలజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.

# నేడే పద్మనాభుడి దీపోత్సవం




**నమస్తే హైదరాబాద్ :** ఆనందపురం మండలం పందలపాకలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి రోడ్డు నిర్మించారు. ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేటు భూమి కూడా ఆక్రమించారని తహశీల్దార్‌కు, స్థానిక పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అధికారులు విచారణ జరుపుతున్నారు. పందలపాకలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూమికి రహదారి లేకుండా పోయింది. దీంతో వారి భూమి ముందు సర్వే నంబరు 52-1లో గల గెడ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి దర్జాగా రోడ్డు నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వ భూమితో పాటు కొంతమంది ప్రైవేటు వ్యక్తుల స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారు. దీనిపై స్థానికులు, వీఆర్వో చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ జరుపుతున్నారు. అయితే ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వెనుకాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్యం తాగాలని వేధిస్తున్నారు! డబ్బులు డిమాండ్ చేస్తున్నారుసీనియర్లపై కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ సమక్షంలో వీసీకి ఫిర్యాదు చేసిన ఏయూ విద్యార్థిఆంధ్ర విశ్వవిద్యాలయంలో జూనియర్ విద్యార్థులను సీనియర్లు వేధిస్తున్నారు. మత్తు పదార్థాలు వినియోగించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ విషయాన్ని వేధింపులకు గురైన ఒక విద్యార్థి మంగళవారం జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ సమక్షంలో ఏయూ వైస్ చాన్సలర్ దృష్టికి తీసుకువచ్చారు. వివరాల్లోకి వెళితే...మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన లక్ష్యంగా కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 'నషా ముక్త అభియాన్' ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు. దీనిని వర్చువల్ విధానంలో లైవ్ స్ట్రీమింగ్ చేశారు. ఆడిటోరియంలో కార్యక్రమం ముగింపు సమయంలో ఒక విద్యార్థి లేచి మైక్ అందుకున్నాడు. అతని పేరు కౌశిక్ బిస్వాస్.

# జనగణనలో కులగణన చేపట్టాలి..సిపిఐ సురేష్ బాబు

**నమస్తే హైదరాబాద్ :**దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది అని అందులో భాగంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. అనంతరం ఏవో కు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో-2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, షెడ్యూల్డ్ తెగల (ఎ) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనని, మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్ధకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయని, గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మ గౌరవం కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఉప్పుటూరి మాధవరావు, చేవూరి దుర్గాప్రసాద్, కల్వకురి హరిబాబు, బొల్లోజుల బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, సుభాను తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కొంప ముంచిన 1318 వరి రకం



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం పెడన మండలం ఎస్విపల్లి పంచాయతీ పరిధిలోని దిరిసేవల్లి రైతు ఆవేదన భారీ వర్షానికి మానుగాయు శోకడంతో వడిపోయిన దిగుబబడులు. పంచాయతీ దిరిశవల్లి గ్రామం తొ పాటు అనేక గ్రామాల్లో ఈ తెగులు సోకింది. దిరిశవల్లి గ్రామంలో 50 ఎకరాలవరకు మాను తెగులు సోకింది. తమకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ బొల్లా నాగేశ్వరావు శాసనసభ్యునికి అధికారులకు విజ్ఞప్తి చేసాడు.అలాగే తమ గ్రామంలో కూడా ఈ తెగులు సోకి దిగు బడులు పడిపోయాయని చేవెంద్ర గ్రామానికి చెందిన ప్రముఖ రైతు చెన్నంశెట్టి శేషయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భాగస్వామ్య సదస్సులో విహంగ్ అడ్వంచర్స్ ఒప్పందం

**క్రూయిజ్ నడపడానికి పలు సంస్థల ఆసక్తి**

**ఇబ్బడిముబ్బడిగా గోల్ఫ్ కోర్సులు**

**'ప్లానెక్స్ రీసైక్లింగ్ ప్రైవేటు లిమిటెడ్', 'సన్‌విక్ గోల్ఫ్' సంస్థల ఎంవోయూలు**

**రూ.750 కోట్లు పెట్టుబడులు, 5,000 మందికి ఉద్యోగాలు**



**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నంలో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టడానికి అనేక సంస్థలు ఆసక్తిగా ముందుకువస్తున్నాయి. వీటిలో కొన్ని గత వారం జరిగిన భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. విశాఖ మహా నగరాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఎనిమిదేళ్ల క్రితం హెలీ టూరిజం తీసుకువచ్చింది. బీచ్‌రోడ్డులో వుడా పార్కు నుంచి రుషికొండ వరకూ రూ.2,500 టిక్కెట్ పెట్టి ప్రయోగాత్మకంగా నడిపింది. విశాఖ నుంచి అరకులోయ కూడా నడపాలని యత్నించింది. సాంకేతిక కారణాల వల్ల అది ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి కోసం ఎటువంటి అనుమతులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉండడంతో మళ్లీ హెలీ టూరిజం నగరంలో ప్రారంభించడానికి విహంగ్ అడ్వంచర్స్ సంస్థ సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకుంది. రూ.20 కోట్లు వెచ్చించి గగన విహారాన్ని విశాఖ ప్రజలకు అందుబాటులోకి తేవడానికి నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు వల్ల 130 మందికి ఉపాధి లభించనుంది. వింగ్ మాస్టర్స్ కో అనే సంస్థ ఏరో అడ్వంచర్ స్పోర్ట్స్‌కు రూ.5 కోట్లు పెట్టుబడి పెడతామని, 70 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఎంఓయూ చేసింది. టెర్మినల్ హోల్డింగ్స్ అనే సంస్థ రూ.500 కోట్లతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఒప్పందం చేసింది. ఇది శ్రీకాకుళం జిల్లాలో వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. దీని ద్వారా 2,200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

విశాఖపట్నం పోర్టు రూ.100 కోట్ల వ్యయంతో ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ నిర్మించింది. దీనిని సద్వినియోగం చేయాలని పర్యాటక శాఖ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. కార్డిలియో గ్రూపు ప్రతినిధులను తీసుకువచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడించింది. కాకినాడ-విశాఖపట్నం-భీమిలి మధ్య ఒక క్రూయిజ్ నడపాలని ప్రభుత్వం కోరింది. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. ఇది కాకుండా శాండీ క్రూయిజ్ ప్రైవేటు లిమిటెడ్ రూ.250 కోట్లతో క్రూయిజ్ మెరైన్ పెట్టడానికి ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గోల్ఫ్ కోర్సులు విశాఖపట్నంలో ముడసర్లోవ పార్కు పక్కనే ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఉంది. నేవీ అధికారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ఇందులో సభ్యులుగా ఉన్నారు. పెద్ద మొత్తంలో భూములు అవసరమయ్యే ఈ ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకు వచ్చారు. భోగాపురం, భీమిలి పరిసరాల్లో వీటికి భూములు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. ప్లానెక్స్ రీసైక్లింగ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ గోల్ఫ్ కోర్సుతో పాటు రిసార్ట్ కూడా పెడతామని ముందుకు వచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టి, 4,200 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. సన్‌విక్ గోల్ఫ్ అనే సంస్థ రూ.350 కోట్లు పెట్టుబడి పెట్టి 1,350 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఎంఓయూ చేసింది.

# రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం: మంత్రి నాదెండ్ల

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని, గతేడాదితో పోలిస్తే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల అకౌంట్లో 24 గంటల్లోనే నగదు జమ చేస్తామన్నారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై.... మండల పరిషత్, హౌసింగ్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే రాము**

**గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవాంతరాలు రాకుండా చర్యలు....**

**ప్రభుత్వ సహాయం కోసం గృహ లబ్ధిదారులు నవంబర్ 30 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి....**

**నియోజకవర్గంలో నూతనంగా 12 పి హెచ్ సి లు మంజూరు....**



**నమస్తే హైదరాబాద్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రత్యేక చొరవతో పని చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మండల పరిషత్, మరియు హౌసింగ్ శాఖల అధికారులతో ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, హౌసింగ్ నిర్మాణాల పురోగతిని ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. నియోజకవర్గ పరిధిలో సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల్లో సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రపోజల్స్ పై అధికారులతో..

# కౌతవరం పిహెచ్సిను తనిఖీ చేసిన... గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**హాస్పిటల్ రికార్డులు.... ఆపరేషన్ థియేటర్, ముఖ్య విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా.... ప్రజలకు వైద్య సేవలు అందించాలి**










**నమస్తే హైదరాబాద్ :** గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ పరిశీలించిన ఎమ్మెల్యే, ల్యాబ్, ఫార్మసీ, ఇతర విభాగాల ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.

ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల వివరాలను వైద్యులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.

వైద్యరంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో, వైద్యులు సిబ్బంది సేవ దృక్పథంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, అడుసుమిల్లి శివ రాజేష్, నాగన్న, కె.నాంజి, జోజి, సాంబయ్య, డాక్టర్ బి. శ్రావ్య, డాక్టర్. దుర్గ మాధవి, సూపర్వైజర్లు ఎం పి హెచ్ ఓ ప్రకాశ్, ఉలుసు ఉమా, భాగ్యలక్ష్మి మరియు ఏఎన్ఎం లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎంలలో ముందుగానే ఓట్లు వేయడం అసాధ్యం..




**నమస్తే హైదరాబాద్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆర్జేడీ సీనియర్ నాయకుడు జగదానంద్ సింగ్ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)లలో ఎన్నికలు మొదలు కావడానికి ముందే.. వేశారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అవుతున్నాయి. పోలింగ్ ప్రారంభించడానికి ముందుగానే ఒక్కో ఈవీఎంలో 25 వేల ఓట్లను వేశారని జగదానంద్ సింగ్ పేర్కొనడం తీవ్ర రాజకీయ చర్చకు దారి తీసింది. ఈ క్రమంలోనే బిహార్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి.. ఈవీఎంలపై ఆర్జేడీ నేత చేసిన వ్యాఖ్యలపై మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయగా.. కేవలం 25 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇది బిహార్ ప్రజల తీర్పును సూచించడం లేదంటూ తీవ్ర ఆరోపణలు చేసిన ఆర్జేడీ పార్టీ.. ఈవీఎంలలో అక్రమాలు జరిగాయని ఆరోపించింది. ఇదే విషయంపై కోర్టుకు వెళ్లే అవకాశం ఉందని సోమవారం చేసిన ప్రకటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై స్పందించిన జగదానంద్ సింగ్.. పోలింగ్ ప్రారంభం కాకముందే ప్రతీ ఈవీఎంలో 25 వేల ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆర్జేడీ 25 సీట్లు గెలుచుకుందని తెలిపారు. ఆర్జేడీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. జగదానంద్ సింగ్ చేసిన వాదన టెక్నికల్‌గా అసాధ్యమని.. ప్రక్రియపరంగా అవాస్తవమని కొట్టివేసింది. ఆర్జేడీ పోలింగ్ ఏజెంట్లు సంతకాలు చేసిన చట్టబద్ధమైన రికార్డులే ఈ ఆరోపణలకు విరుద్ధంగా ఉన్నాయని ఈసీ స్పష్టం చేసింది. ఈవీఎంలకు వైఫై, బ్లూటూత్, ఇంటర్నెట్ లేదా మరే ఇతర ఎక్స్‌టర్నల్ కనెక్టివిటీ ఉండదని.. అందువల్ల వీటిని రిమోట్ లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని ఈసీ వెల్లడించింది. పోలింగ్ ప్రారంభం కావడానికి ముందే.. ప్రతీ ఈవీఎం అన్ని బ్యాలెట్‌లను సున్నాగా చూపిస్తుందని.. అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహిస్తారు. ఆ తర్వాత మాక్ ఓట్లన్నీ క్లియర్ చేసిన తర్వాత మాక్ పోల్ సర్టిఫికేట్‌పై అన్ని పార్టీల ఏజెంట్లతో సంతకాలు తీసుకుంటారు. ఏ ఈవీఎం ఏ బూత్‌కు వెళ్తుందో ఎవరూ ఊహించకుండా ఉండేందుకు.. ఈవీఎంలు రెండు దశల రాండమైజేషన్ చేస్తారని ఈసీ తెలిపింది. ప్రతీ ఈవీఎం వీవీప్యాట్ యూనిట్‌తో జత చేసి ఉంటుంది. ప్రతీ నియోజకవర్గంలో ర్యాండమ్ వీవీప్యాట్ ఓట్లను లెక్కించడం ద్వారా ఆడిట్ చేస్తారు. ఈవీఎం, వీవీప్యాట్‌ల మధ్య ఎక్కడా ఓట్ల తేడా రాలేదని ఈసీ స్పష్టం చేసింది.ఆర్జేడీ పార్టీకి పోలింగ్ ఏజెంట్లు మాక్ పోల్ సర్టిఫికేట్‌లు.. నమోదైన ఓట్ల వివరాలకు సంబంధించిన ఫారం 17సీ, సీలింగ్ డాక్యుమెంట్లపై ఎలాంటి అభ్యంతరాలను లేవనెత్తకుండానే సంతకాలు చేశారని ఎన్నికల సంఘం ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చింది. కానీ ప్రస్తుతం చేస్తున్న ఆరోపణలు, వాదనలు మాత్రం వాటికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని ఈసీ తన ప్రకటనలో తెలిపింది.


# వేర్వేరు మోసాల పై కేసులు నమోదు..

**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో సోమవారం వివిధ ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు మోసాల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సైదు బాబు తెలిపారు.కంభం రోడ్ లో నివాసం ఉండే డి. సుజాత తన ఇంటి దగ్గర నివాసముండే జే కోటిరెడ్డి కి సుమారు పది తులాల బంగారు ఆభరణాలు లక్ష రూపాయల నగదును అవసరానికి ఇస్తే తనకు మళ్ళీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్నానికి చెందిన ఎస్ కోటేశ్వరరావు ఇటీవల జె . శ్రీకాంత్ దగ్గర ఐదు లక్షల చీటీ పాడాడు. అయితే డబ్బులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని తనకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు....



# విపక్షాల దౌర్బల్యమే మోదీ విజయం





**నమస్తే హైదరాబాద్ :** 'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ దేశంలోని పరిస్థితులు చూస్తుంటే ప్రధాని మోదీకి దేశ రాజకీయాల్లో తిరుగులేదనే అభిప్రాయం చాలా మందిలో నెలకొని ఉన్నదని తెలుస్తోంది. మోదీకి మించిన, బలమైన నాయకుడు ఇతర పార్టీల్లో లేకపోవడం మాత్రమే కాదు, భారతీయ జనతా పార్టీకున్న ఎన్నికల యంత్రాంగం, పటిష్ఠ వ్యూహరచన చేసే శక్తి, కింది స్థాయి నుంచి పరిస్థితులను అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోగల నిశిత దృష్టి, అన్నిటినీ మించి వ్యవస్థలపై ఉన్న పట్టు మూలంగా కమలనాథులను ఓడించడం కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు సాధ్యం కాదేమోనన్న అంచనా చాలా మందికి ఉన్నది.అయినప్పటికీ బిహార్‌లో ఫలితాలు భిన్నంగా ఉండవచ్చునేమో అన్న ఆశలు బీజేపీ వ్యతిరేకులకు చివరివరకూ మిణుకుమిణుకుమంటూనే ఉన్నాయి. దాదాపు 20 ఏళ్లు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉండడం, బీజేపీకి స్థానిక నాయకుడంటూ లేకపోవడం మాత్రమే కాదు, ఎన్నికల కమిషన్ అక్రమాలు చేస్తున్నదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు ఉధృతంగా ప్రయత్నం చేయడం, బలహీనవర్గాలకు మోదీ వ్యతిరేకమని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తీవ్రయత్నాలు చేయడం మూలంగా ప్రతిపక్షాలు పుంజుకోవచ్చుననే అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ ఇద్దరూ చేపట్టిన ఓటర్ అధికార యాత్రకు భారీ ఎత్తున ప్రతిస్పందన లభించింది. ఒక లక్ష్యం ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ఏరియాలో ఈ యాత్రను చేపట్టారు. గయాలో తొక్కిసలాటలో ఒక యువకుడు కూడా మరణించాడు. ముఖ్యంగా సీమాంచల్‌లో రాహుల్ యాత్ర అన్ని రికార్డులను అధిగమించి 2 లక్షలకు పైగా జనాన్ని ఆకర్షించింది. ఎన్నికల ప్రచార సమయంలో కూడా రాహుల్, ప్రియాంక, తేజస్వి సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.'బహిరంగ సభలకు, యాత్రలకు జనం పెద్ద సంఖ్యలో హాజరు కావడం, హాజరైన జనం ఓటర్లుగా మారడం అనేది ఒకటి కాదు' అనేది చరిత్రలో అనేకసార్లు రుజువైంది. 1994లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పాల్గొన్న ఏలూరు సభకు లక్షలాది మంది హాజరయ్యారు. కానీ ఆశ్చర్యకరమేమంటే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కేవలం 26 సీట్లు రాగా, తెలుగుదేశం 216 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ కంటే వామపక్షాలకు ఎక్కువ(34) సీట్లు లభించాయి. 1977లో ఎమర్జెన్సీ అనంతరం ఉమ్మడి బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం ఆమెకు నీరాజనాలు పట్టారు. కానీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ బిహార్‌లో అప్పుడున్న మొత్తం 54 సీట్లను కోల్పోయింది. ఈ రెండు సంఘటనలతో పాటు రాహుల్ సభలకు పెద్ద సంఖ్యలో జనం రావడాన్ని బట్టి రెండు అంచనాలకు రావచ్చని స్పష్టమవుతోంది. ప్రజా వ్యతిరేకత అనేది ఉంటే అది పైకి కనపడకుండా చాప కింద నీరు లాగా పాకుతుంది. ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు ఇద్దరూ కాంగ్రెస్ పట్ల ప్రజా వ్యతిరేకతను కనిపెట్టలేకపోయారు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో రాహుల్ విఫలమయ్యారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జనం నాడిని పసిగట్టి అందుకు తగ్గ వ్యూహరచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతోంది. ప్రతికూల అంశాలను కూడా మోదీ అనుకూలంగా మార్చుకోగలిగితే, అనుకూల అంశాలను కూడా రాహుల్ వ్యతిరేకంగా మార్చుకుంటున్నారేమో!ఆశ్చర్యమేమంటే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సభలకు పెద్ద సంఖ్యలో జనం వచ్చిన నియోజకవర్గాలన్నిటిలోనూ కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కాంగ్రెస్ గెలిచిన ఆరు సీట్లలో మూడు సీట్లు అతి స్వల్ప మెజారిటీతో గెలిచింది. కాంగ్రెస్ 5 సీట్లలోనూ, ఆర్‌జేడీ ఒక సీటులోనూ డిపాజిట్ కోల్పోగా ఎన్డీఏ ఎక్కడా డిపాజిట్ కోల్పోకపోవడం గమనార్హం.

ఒక యంత్రాంగం అంటూ లేకపోవడం వల్ల కాంగ్రెస్ ఓడిపోయింది. కానీ ఆర్‌జేడీ ఘోర వైఫల్యమే బిహార్ ఎన్నికల్లో అన్నిటికంటే విడ్డూరమైన విషయం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్‌జేడీ అన్ని పార్టీల కంటే ఎక్కువగా%-% అంటే 75 సీట్లు గెలుచుకుంది. ఈసారి తన సీట్లు తప్పకుండా పెంచుకుంటుందని చాలా మంది ఆశించారు. బిహార్‌లో మండల్ రాజకీయాల్లో బలమైన పునాది ఉన్న రాష్ట్రీయ జనతాదళ్ 143 సీట్లలో పోటీ చేసి కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకోవడానికి కారణం ఏమిటి? ఆర్‌జేడీకి ప్రధాన ఓటు బ్యాంక్ అయిన యాదవులకూ, ఇతర అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలు, మహిళలు, దళితులకూ మధ్య వైరుధ్యం ఈ ఎన్నికల్లో కొట్టొచ్చినట్లు కనపడిందని ఒక విశ్లేషకుడు తెలిపారు. యాదవులకు 37 శాతం సీట్లిచ్చి, అత్యంత వెనుకబడిన వర్గాలకు కేవలం 11 శాతం సీట్లు ఇవ్వడం వల్ల ఆర్‌జేడీ కొత్త సామాజిక పునాదిని ఏర్పర్చుకోలేకపోయిందని ఆయన చెప్పారు. తన సొంత కుటుంబంలోని లుకలుకలనే ఆర్‌జేడీ పరిష్కరించుకోలేకపోయింది. ఆర్‌జేడీ తన వైఫల్యానికి గతంలో లాగా కాంగ్రెస్ వంటి మిత్రపక్షాలను నిందించేందుకు వీలు లేకుండా పోయింది. తాను పోటీ చేసిన సీట్లలో నాలుగోవంతు కూడా గెలుచుకోలేనప్పుడు ఇతరులను నిందించి అర్థం లేదు.ఇంకా ఆశ్చర్యకరమయిన విషయం ఏమంటే దేశంలో ఎన్నో పార్టీల తరపున వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిశోర్ స్వయంగా పార్టీ పెట్టి, గత ఏడాది కాలంగా జనం మధ్యలో తిరగడం ప్రారంభించారు. అనేకమంది మాజీ బ్యూరోక్రాట్లు, మేధావులకు టిక్కెట్లు ఇచ్చారు. ఆయన సభలకు కూడా జనం భారీగా హాజరయ్యారు. ఇంతకాలం తాను పార్టీల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలను ఆయన విచ్చలవిడిగా ఖర్చు పెట్టారు. బిహార్‌లో జన ప్రభంజనం వీస్తుందని, బొటాబొటి మెజారిటీ వచ్చినా అది తన ఓటమిగానే భావిస్తానని ఆయన చెప్పుకున్నారు. కానీ ఆయన మాటలన్నీ ప్రగల్భాలుగా మిగిలిపోయాయి. ఆయన స్థాపించిన 'జన సురాజ్ పార్టీ' 238 స్థానాల్లో పోటీ చేస్తే 236 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. రాజకీయ పార్టీలు ఎంతవరకు ఇలాంటి వ్యూహకర్తలను నమ్మాలో గ్రహించేందుకు ప్రశాంత్ కిశోర్ ఘోర వైఫల్యం ఒక ఉదాహరణ.ప్రశాంత్ కిశోర్ మాత్రమే కాదు, మహాగఠ్ బంధన్‌లో ఉన్న అన్ని పార్టీలు గతంలో కంటే ఘోరంగా పరాజయం పొందడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. మండల్ రాజకీయాలకు నెలవైన బిహార్‌లో ఎవరూ ఊహించలేని మార్పు జరుగుతున్నదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. అది బీజేపీ సీట్ల సంఖ్య ఈసారి గతంలో కంటే ఎక్కువ పెరగడమే కాక, బీజేపీతో చేతులు కలిపిన పార్టీలు కూడా తమ సంఖ్యా బలాన్ని పెంచుకోవడం కూడా. బీజేపీ హిందూత్వ రాజకీయాలు బిహార్‌లోనూ ప్రభావం చూపుతున్నాయని ఒక విశ్లేషకుడు అంటే, ప్రజలు మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి స్వాగతం పలుకుతున్నారని ఎన్డీఏ భాగస్వామి పక్షమైన తెలుగుదేశం అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్లేషించారు. ఏమైనా బిహార్‌లో బీజేపీ సారథ్యంలో ఎన్డీఏ విజయం సాధించడం దేశ రాజకీయాల తీరుతెన్నులపై ప్రభావం చూపక తప్పదు.

ప్రతిపక్ష కూటమిలో మొదటి నుంచి పొడజూపిన అంతర్గత వైరుధ్యాలు కూడా ఈ ఫలితాలకు దారితీసి ఉండవచ్చు. ఓటర్ అధికార యాత్ర ద్వారా ప్రదర్శించిన వాపును బలుపుగా మార్చుకోవడంలో కాంగ్రెస్, ఆర్‌జేడీ విఫలమయ్యాయి. సీట్ల సర్దుబాటులో రెండు పార్టీలు చివరి వరకు ఘర్షించడం, స్నేహపూర్వక పోటీ పేరుతో దాదాపు 10 సీట్లలో కాంగ్రెస్ మిత్రపక్షాలతో తలపడడం, ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును ప్రకటించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం, ఉమ్మడి మేనిఫెస్టో విడుదలకు రాహుల్‌గాంధీ హాజరుకాకపోవడం, ఆర్‌జేడీపై లాలూ హయాంలో పడ్డ జంగిల్ రాజ్ ప్రభావం ప్రజలు మరచిపోకపోవడం లాంటి అనేక కారణాల వల్ల మహాగఠ్ బంధన్ ఒక సమైక్య శక్తిగా ఏనాడూ కనిపించలేదు. అదే సమయంలో బీజేపీ, ఎన్డీఏ మిత్రపక్షాలు తమ మధ్య విభేదాలను ఎంతో ముందుగా పరిష్కరించుకోవడం, హోంమంత్రి అమిత్ షా ఢిల్లీని కూడా విస్మరించి దాదాపు 20 రోజులు అక్కడే మకాం వేయడం, మోదీ ఉధృతంగా ప్రచారం చేయడం, ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించలేకపోయినా హిందూ ఓట్లను సంఘటితం చేయగలగడం ఎన్డీఏ గెలుపునకు దారితీసింది.

అయినా ఎన్డీఏ 200కు పైగా సీట్లను గెలుచుకుంటుందని ఏ పరిశీలకుడూ ముందుగా ఊహించలేదు. ఎన్నికల సమయంలో మహిళలకు పెద్ద మొత్తంలో నిధులు పంపిణీ చేయడం వంటి కారణాలు ఎన్డీఏ గెలుపునకు దోహదం చేస్తాయని అంచనా వేసినవారు కూడా కొద్దిపాటి ఆధిక్యతతో ఎన్డీఏ అధికారంలోకి వస్తుందని మాత్రమే ఊహించారు. కానీ ఎన్డీఏకు అనూహ్యమైన విజయం లభించింది. ఎన్నికల అక్రమాలే కారణమని, ఎన్నికల కమిషన్ అధికార పార్టీకి అనుగుణంగా నడుచుకుందని ప్రతిపక్షాలు విమర్శించినంత మాత్రాన ఈ విజయం ప్రాధాన్యం తగ్గిపోదు. తమ ఆరోపణలు, విమర్శలు ప్రజలను కదిలించలేనప్పుడు వాటివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. బిహార్ ఎన్నికల్లో విజయం సాధించి, తన నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి, తనపై ఇంటా బయటా వస్తున్న విమర్శలను తిప్పికొట్టి అజేయుడుగా మారడానికి మోదీ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నిస్తారన్న విషయం తెలిసినప్పటికీ బీజేపీ వ్యూహాల్ని అంచనా వేయడంలోను, తమ పార్టీలను పటిష్ఠంగా మార్చుకోవడంలోనూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు విఫలమయ్యాయన్న విషయం స్పష్టమవుతోంది. ప్రతిపక్షాల దౌర్బల్యమే మోదీకి శ్రీరామరక్ష.

## శారదా నదిలో ఇసుక పంట!



దేవరాపల్లి, నవంబరు 18 మొంథా తుఫాన్ సమయంలో కురిసిన భారీ వర్షాలతో మండలంలోని పలుచోట్ల శారదా నదిలో భారీ మొత్తంలో ఇసుక మేటలు వేసింది. ఇదే అదనుగా భావించిన గ్రామస్థాయి నాయకులు.. పార్టీలకు అతీతంగా ఇసుక తవ్వకాల కోసం వేలం పాటలు నిర్వహిస్తున్నారు. మండలంలో తామరబ్బ, సమ్మెద, చింతలపూడి, దేవరాపల్లి, తెనుగుపూడి, వెంకటరాజపురం, తిమిరాం, మామిడిపల్లి, వేచలం, కలిగొట్ల, బి.కింతాడ గ్రామాల పరిధిలో శారదా నదిలో పలుచోట్ల ఇసుక మేటలు వేసింది. కానీ మండలంలో ఎక్కడా అధికారికంగా ఇసుక రీచ్‌లు లేదు. అయితే స్థానికంగా ఇళ్లు, ఇతర నిర్మాణాల నిమిత్తం ముందస్తు అనుమతితో నదుల్లో నుంచి నిర్ణీత పరిమాణంలో ఇసుక తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. దీనిని గ్రామాల్లో కొంతమంది నాయకులు తమకు అనుకూలంగా మార్చుకుని దర్జాగా ఇసుక వ్యాపారం సాగిస్తున్నారు. ఇందుకోసం శారదా నదిలో వున్న ఇసుక నిల్వలు, రవాణా సదుపాయం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని వేలం పాటలు నిర్వహిస్తున్నారు. తెనుగుపూడి వద్ద నదిలో ఏడాదిపాటు ఇసుక తవ్వకాల కోసం రూ.30 లక్షలకు వేలం పాట పాడినట్టు తెలిసింది. రాజకీయంగా ప్రత్యర్థులుగా వున్న నేతలు.. ఇసుక విషయానికి వచ్చేసరికి ఒక్కటవుతున్నారు. శారదా నదిలో చింతలపూడి, తామరబ్బ గ్రామాల పరిధిలో ఇసుక తవ్వి, విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని గ్రామాలకు రవాణా చేస్తున్నారు. తెనుగుపూడి నుంచి ఇదే జిల్లా వేపాడ, ఎల్.కోట, కొత్తవలస మండలాలకు సరఫరా చేస్తున్నారు. ఇక రైవాడ రిజర్వాయర్‌కు ఎగువున వున్న అనంతగిరి మండల పరిధిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. నది నుంచి ఉన్న దూరాన్నిబట్టి ట్రాక్టర్ ఇసుక రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు విక్రయిస్తున్నారు.

## జైశంకర్ స్పష్టమైన హెచ్చరిక!

కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉగ్రవాదంపై భారత్ వైఖరిని గట్టిగా వినిపించారు. భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు తమ దేశానికి పూర్తిగా ఉందని ఆయన స్పష్టం చేశారు.రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ లో పాల్గొన్న ఆయన, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని జైశంకర్ బలంగా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది అన్ని దేశాలకు ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.

## వైభవంగా సత్యసాయి నారాయణ రథోత్సవం

పుట్టపర్తి, టౌన, నవంబరు 18 సత్యసాయి శత జయంతి ఉత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. సాయికుల్వంతులో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీసాయి సత్యనారాయణ సామూహిక వ్రతాలను నిర్వహించారు. సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పుట్టపర్తిలో మంగళవారం అశేష భక్తులనడుమ సత్యసాయి నారాయణ రథోత్సవం జరిగింది. సాయికుల్వంతు మందిరంలో సత్యసాయి స్వర్ణ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణ విగ్రహాన్ని, వేణుగోపాలస్వామి, సీతారాముల ఉత్సవ మూర్తులను గోపురం వద్దకు తోడ్కొని వచ్చి వెండి రథంపై కొలువుదీర్చారు. సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ హారతి ఇచ్చి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథం ముందు విద్యార్థులు వేదమంత్రాలు పటిస్తూ నడవగా, వారి వెనుక మంగళవాయుద్యాలు, భజనలు, కోలాటం, గురవయ్యల నృత్యం, దేవతా వేషధారణలో చిన్నారులు కదిలారు. ఈ వేడుకను చూసేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సత్యసాయి రథోత్సవంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ భక్తులు తమ తమ ప్రాంతాల సంప్రదాయ నృత్యాలతో అలరించారు. రథోత్సవంపై డ్రోన కెమరాతో పూల వర్షం కురిపించారు. పెద వెంకమరాజు కల్యాణ మండపానికి చేరుకున్న అనంతరం రథానికి రత్నాకర్, వేద పండితులు మంగళహారతి ఇచ్చి రథోత్సవాన్ని ముగించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరా రెడ్డి, మాజీ ఎంపీ మురళీ మోహన, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళల ద్వారా సమాజానికి సంస్కృతిని, సేవలను, ఆధ్యాత్మికతను పంచేందుకే సత్యసాయి 30 ఏళ్ల క్రితం, 1995లో శ్రీసత్యసాయి అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ప్రారంభించారు. ఏటా నవంబరు 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో 30వ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని హిల్‌వ్యూ స్టేడియంలోనే నిర్వహిస్తున్నారు. దేశవిదేశాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు ఈ క్యాక్రమానికి హాజరుకానున్నారు.

హిల్‌వ్యూ స్టేడియం ముస్తాబు

హిల్ వ్యూ స్టేడియంలో బుధవారం జరిగే సత్యసాయ శత జయంతి వేడుకలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. వీవీఐపీలు కూర్చునేందుకు ఒక వేదిక, సాంస్కృతిక ప్రదర్శనలకు మరో వేదికను ఏర్పాటు చేశారు. భక్తుల కోసం స్టేడియంలో భారీ ఎల్ఈడీ స్క్రీనలను ఏర్పాటు చేశారు. మహిళలు, పురుషులకు వేర్వేరు గ్యాలరీలను ఏర్పాటు చేశారు. భక్తులు, అతిథులకు నారాయణ సేవ, తాగునీరు, వైద్యం, రవాణా.. ఇలా అన్ని సౌకర్యాలను కల్పించారు.అలరించిన సురాంజలి

సత్యసాయి భక్తులు సురాంజలి పేరిట నిర్వహించిన సంగీత కచేరి భక్తులను అలరించింది. సాయికుల్వంతు సభా మంటపంలో మంగళవారం రాత్రి అభి, కుమారి అంతరానంది బృందం సంగీత గాన కచేరి నిర్వహించింది. అనంతరం ట్రస్టు ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. సత్యసాయి ప్రేమతత్వంపై విద్యార్థులు భక్తిగీతాలను ఆలపించారు. వేలాది మంది భక్తులు సత్మసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు నారాయణ సేవను అందించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పుట్టపర్తికి బుధవారం వస్తున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన కల్యాణ్, మంత్రి నారా లోకేశ తదితరులు ఇప్పటికే పుట్టపర్తికి చేరుకున్నారు. ప్రధాని ఉదయం 9.30 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఆయనకు స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం 12.25 గంటల వరకూ వేడుకలలో పాల్గొంటారు. అనంతరం కోయంబత్తూరుకు వెళతారు. ప్రధాని పర్యటనకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. పుట్టపర్తికి వెళ్లే అన్ని మార్గాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. సత్యసాయి స్మారకంగా రూ.100 నాణేన్ని, నాలుగు తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరిస్తారు. వంద మంది రైతులకు పాడి ఆవులను పంపిణీ చేస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదేళ్లలోపు బాలికలకు ఆర్థిక భరోసానిచ్చే బృహత్తర పథకాన్ని ప్రారంభిస్తారు. విద్య, వైద్య, సామాజిక రంగాల్లో సేకు సంబంధించిన మరో ప్రధానమైన పథకాన్ని ప్రధాని చేత సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆవిష్కరించే అవకాశం ఉంది.

- హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే వేడుకలలో సుమారు 500 మంది వీవీఐపీలు పాల్గొంటారు. సచిన టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్, మాజీ సీజేఐ జస్టిన ఎన్వీ రమణ తదితరులు ఇప్పటికే పుట్టపర్తికి చేరుకున్నారు.

- భద్రత కట్టుదిట్టం

శత జయంతి ఉత్సవాలకు బుధవారం లక్ష మందికి పైగా భక్తులు వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు, పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాని పర్యటన ముగిసేదాకా పుట్టపర్తికి వచ్చే వాహనాలను బ్రహ్మణపల్లి, ఎనుములపల్లి, పడమర గేట్ మీదుగా మళ్లించారు. అనంతరం యథావిధిగా రాకపోకలు సాగించవచ్చు. కలెక్టర్ శ్యాంప్రసాద్, జేసీ మౌర్య భరద్వాజ్, ఎస్పీ సతీశ కుమార్, ట్రస్టు ప్రతినిధులు చక్రవర్తి, నాగానందం, ప్రసాద్, డాక్టర్ మోహన, సేవాసంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్ పాండే, కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు చలం, తెలంగాణ అధ్యక్షుడు వెంకట్రావు, ఏపీ అధ్యక్షుడు లక్ష్మణరావు సహా పలువురు సేవాదళ్ ప్రతినిధులు వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

- ఘన స్వాగతంసీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి రెవెన్యూ, జిల్లా ఇనచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఛీఫ్ సెక్రటరీ విజయానంద్, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు పల్లె సింధూరా రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మెన పూల నాగరాజు, మాజీ మంత్రి పల్లెరఘునాథ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట్ల అంజనప్ప, వెంకటశివుడు యాదవ్ తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి షాదీ మహాల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్ హౌస్‌లో బసచేశారు. మంత్రి లోకేశ కప్పలబండ పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన టెంట్ హౌస్‌లో బసచేశారు.



# సినిమా



## టాలీవుడ్ నటి సంచలన నిర్ణయం

ఏ రంగంలోనైనా రిటైర్మెంట్ ఉంటుందేమో కానీ యాక్టింగ్ కు అలాంటివేవీ ఉండవు. అందుకే అమితాబ్ బచ్చన్ లాంటి దిగ్గజ నటులు ఏడు పదుల వయసులోనూ సినిమాలు చేస్తున్నారు. ఒక బిగ్ బీనే కాదు సినిమా ఇండస్ట్రీలో చాలామంది తాము కడవరకు నటిస్తూనే ఉంటామని చెబుతుంటారు. కొందరు మాత్రమే సినిమా అవకాశాలు వస్తున్నా వద్దని చెబుతూ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటారు. ఇప్పుడు టాలీవుడ్ సీనియర్ నటి తులసి కూడా అలాంటి నిర్ణయమే తీసుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో 'అమ్మ' పాత్రకుల కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఆమె సంచలన ప్రకటన చేసింది. ఇక సినిమాలు చేయనంటూ సోషల్ మీడియా వేదికగా షాకింగ్ పోస్ట్ పెట్టింది. 'షిరిడీ దర్శనం కొనసాగిస్తూ డిసెంబర్ 31న మరోసారి దర్శనానికి వెళ్తున్నాను. అయితే దీనితో నటన నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే ఇకపై సాయినాథతో ప్రశాంతంగా నా ప్రయాణాన్ని కొనసాగించాలని అనుకుంటున్నా. నా ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు గౌరవిస్తారని కోరుకుంటున్నా. జీవితాన్ని నేర్చుకోవడంలో నాకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు' అంటూ రాసుకొచ్చింది తులసి.ప్రస్తుతం తులసి పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆమె నిర్ణయం పట్ల ప్రతి ఒక్కరు షాక్ కు గురవుతున్నారు. కాగా తులసి మూడేళ్ల వయసులోనే సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. బాలనటిగా తెలుగు, తమిళ, కన్నడ, భోజ్‌పురి భాషల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గానూ సక్సెస్ అయ్యింది. ఇదే క్రమంలో సినిమాలు చేస్తుండగానే కన్నడ దర్శకుడు శివమణిని పెళ్లి చేసుకుంది. దీని తర్వాత కొన్నాళ్ల పాటు నటనకు విరామం ఇచ్చారామె. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో తల్లి పాత్రలతో మళ్లీ సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేశారు. ప్రభాస్, రామ్ పోతినేని, అల్లు అర్జున్ ఇలా ఎందరో హీరోలకు తల్లిగా నటించి మెప్పించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో ఆంధ్రా కింగ్ తాలుకా మూవీతో పాటు తమిళంలో రెండు మూడు సినిమాలు చేస్తుంది. వీటితో పాటు పలు సినిమా అవకాశాలు కూడా వస్తున్నాయి. అయితే ఇంతలోనే నటనకు ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు సంచలనం నిర్ణయం తీసుకుంది తులసి.





## చలికాలంలో నిమ్మరసం తాగితే ఏమౌతుంది..

నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రజలు సాధారణంగానే ఈ విటమిన్ కోసం మాత్రమే నిమ్మకాయను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కానీ, విటమిన్ సి తో పాటు, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం కూడా నిమ్మకాయలో సమృద్ధిగా ఉన్నాయని మీకు తెలుసా. దీనితో పాటు దానిలో లభించే ఖనిజాలు కలిసి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ప్రజలు ఎక్కువగా వేసవిలో నిమ్మకాయ నీటిని తీసుకుంటారు. దీనిని తాగడం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. శక్తిని అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో శీతాకాలంలో నిమ్మకాయ నీటిని తాగవచ్చా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది? మీరు కూడా డౌంట్‌తో ఉన్నారా..? అయితే, చలికాలంలో కూడా నిమ్మకాయ నీటిని తాగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కానీ, మీరు దానిని సరైన పద్ధతిలో మాత్రమే తీసుకోవాలని అంటున్నారు. అదేలాగో ఇక్కడ చూద్దాం..మీరు శీతాకాలంలో నిమ్మకాయ నీటిని తీసుకోవాలంటే, గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. వాతావరణం కొంచెం మెరుగ్గా ఉన్నప్పుడు ఉదయం 10-11 గంటల మధ్య తీసుకోవచ్చు. నిమ్మకాయ నీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి శీతాకాలంలో కూడా దీనిని తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. చలికాలంలో నిమ్మకాయ నీరు తాగడం వల్ల శరీరం నిర్విషీకరణకు సహాయపడుతుంది. విషవ్యర్థాలు సులభంగా తొలగిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మంది జీర్ణవ్యవస్థ అస్తవ్యస్థంగా మారుతుంది. అలాంటి వారు నిమ్మకాయ నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. నిమ్మకాయ నీరు తాగడం వల్ల చర్మం లోపలి నుండి మెరుగుపడుతుంది. ఇది బరువు తగ్గడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. నిమ్మకాయ నీరు జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.అయితే, నిమ్మకాయ ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, అధిక వినియోగం శరీరానికి హాని కలిగిస్తుంది. చలికాలంలో నిమ్మకాయ నీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాల సున్నితత్వం సమస్య పెరుగుతుంది. అసిడిటీ, కడుపు సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అంతేకాదు, శీతాకాలంలో నిమ్మకాయ నీటిని ఎక్కువగా తాగడం వల్ల జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి మితంగా తీసుకోండి.

## బొప్పాయిని అరటి పండుతో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



అరటిపండు, బొప్పాయి ఈ రెండు రకాల పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆరోగ్య నిపుణులు కూడా ఈ రెండు పండ్లను ఎక్కువగా తినాలని చెబుతుంటారు. అంతేకాకుండా ఈ రెండూ పండ్లు అన్ని చోట్ల అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే ఈ పండ్లు వేర్వేరుగా తినాలి. అదే కలిపి తిన్నారో మొదటికే మోసం వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అరటిపండ్లతో బొప్పాయి తినడం ఎందుకు మంచిదికాదో ఇక్కడ తెలుసుకుందాం..అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. ఈ పండులో మనకు అవసరమైన పొటాషియం, కాల్షియం లభిస్తాయి. ఇది కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బొప్పాయిని క్రమం తప్పకుండా తీసుకోవడం కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. అందువల్ల, ఆ రెండు పండ్లు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో సహాయపడతాయి. కానీ అరటిపండ్లు, బొప్పాయి వేర్వేరు లక్షణాలు కలిగిన పండ్లు. అందుకే వీటిని కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు అంటున్నారు. అంతే కాదు వీటిని కలిపి తినడం వల్ల వాంతులు, అలెర్జీలు, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయట. ముఖ్యంగా శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయిని అరటితో కనిపి తినకుండా ఉండటమే మంచిదని అంటున్నారు.

ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయంటే?

అరటిపండ్లు, బొప్పాయి కలిపి తినడం వల్ల కొంతమందిలో ఉబ్బరం, ఇతర శ్వాసకోశ సమస్యలు వస్తాయి. అందుకే ఈ పండ్ల కలయిక మంచిది కాదు. బదులుగా, సమస్యలు తీవ్రం కాకుండా నిరోధించడానికి వేర్వేరు సమయాల్లో వాటిని తీసుకోవడం మంచిది. అయతే బొప్పాయి, అరటి పండ్లను విడివిడిగా తినడం శరీరానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం అరటిపండ్లు శరీరాన్ని చల్లబరుస్తాయి. బొప్పాయిలు శరీరాన్ని వేడి చేస్తాయి. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. తలనొప్పి, వాంతులు, తలతిరగడం, అలెర్జీలు, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఈ రెండు పండ్ల కలయికను వీలైనంత వరకు తగ్గించడం బెటర్. తద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## సిరీస్ సమం చేయాలంటే గెలవాల్సిందే.

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి తర్వాత, టీమిండియా ఇప్పుడు 0-1తో వెనుకబడి ఉంది. సిరీస్‌ను సమం చేయాలంటే నవంబర్ 22 నుంచి గువహతిలో జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ కచ్చితంగా గెలవాలి. అయితే ఈ కీలకమైన మ్యాచ్‌కు ముందు భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఆడకపోవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గిల్‌కు మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం గిల్ జట్టుతో కలిసి గువహతికి ప్రయాణించినా అతని ఆరోగ్య పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు. గిల్ ఒకవేళ అందుబాటులో లేకపోతే వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ జట్టుకు నాయకత్వం వహించే అవకాశం ఉంది.గిల్ స్థానంలో ఆడించేందుకు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని తిరిగి టీమిండియాలోకి తీసుకున్నారు. మొదట్లో ఇండియా-ఎ తరఫున ఆడేందుకు రిలీజ్ అయిన నితీష్, గిల్ రిప్లేస్‌మెంట్‌గా జట్టుతో తిరిగి చేరాడు. మరోవైపు చైనామెన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. నవంబర్ నెలాఖరులో కుల్దీప్‌కు పెళ్లి ఉండటం వలన అతను బీసీసీఐకి సెలవు కోసం అభ్యర్థన పంపినట్లు తెలుస్తోంది. కుల్దీప్ లేకపోతే భారత జట్టు స్పిన్ విభాగంపై మరింత భారం పడుతుంది.

ప్రస్తుత పరిస్థితులు, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌతాఫ్రికాతో జరిగే రెండో టెస్ట్‌కు భారత జట్టు సంభావ్య ప్లేయింగ్ ఎలెవన్ ఈ విధంగా ఉండే అవకాశం ఉంది.. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఆడగా, మిడిల్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ (కెప్టెన్ %డ% వికెట్ కీపర్) ఉంటారు. ఆల్‌రౌండర్లుగా నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఉండగా, పేస్ బౌలర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు నాయకత్వం వహిస్తారు. ఈ బలంగా ఉన్న ప్లేయింగ్ ఎలెవన్ ద్వారా భారత జట్టు సిరీస్‌ను 1-1తో సమం చేయాలని గట్టి ప్రయత్నం చేయనుంది.




## అదె ఇదెక్కడి మ్యాచ్ రా నాయనా..

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది.యూఏఈ తరఫున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ దానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు.

పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..